# పదవతరగతి పబ్లిక్ పరీక్షలు - మాదిరి పాఠ్యప్రణాళికా విభజన - ప్రశ్నాపత్రం భారత్వం

## తెలుగు పేపర్-I

**(తెలుగు వాచకం నుండి)**

**I. అవగాహన (15 మా.)**

- ప్రతిపదార్థం - 5 మా.
- పరిచితపద్యం - ప్రశ్నలు - 5 మా.
- పరిచితగద్యం - ప్రశ్నలు - 5 మా.

**II. స్వీయరచన (20 మా.)**

- పద్యభాగంనుండి 2 లఘుప్రశ్నలు - 2 × 2 = 4 మా.
  1 వ్యాసరూపప్రశ్న - 1 × 6 = 6 మా.
- గద్యభాగంనుండి 2 లఘుప్రశ్నలు - 2 × 2 = 4 మా.
  1 వ్యాసరూపప్రశ్న - 1 × 6 = 6 మా.

**III. భాషాంశాలు (15 మా.)**

(సంధులు, సమాసాలు, అర్థాలు, నానార్థాలు, పర్యాయపదాలు, వ్యుత్పత్త్యర్థాలు, ప్రకృతి-వికృతులు, ఛందస్సు, అలంకారాలు)

---

## తెలుగు పేపర్-II

**(ఉపవాచకం (15 మా.), సృజనాత్మకత - జనరల్ (20 మా.), వ్యాకరణం - టెక్స్‌బుక్‌నుండి (15 మా.)**

**I. అవగాహన (15 మా.)**

- పరిచితగద్యం (ఉపవాచకం) - 5 మా.
- అపరిచిత పద్యం (సరళపద్యం-శతకపద్యం) - 5 మా.
- అపరిచిత గద్యం - 5 మా.

**II. స్వీయరచన/సృజనాత్మకత (20 మా.)**

- స్వీయరచనకు సంబంధించి వ్యాసరూపప్రశ్నలు (ఉపవాచకంనుండి) - 2 × 5 = 10 మా.
- సృజనాత్మక అంశాలు - 2 × 5 = 10 మా.
  (ప్రక్రియలు - లేఖ, వ్యాసం, సంభాషణ, కవితలు రాయడం, సూక్తివాక్యాలు, కరపత్రం మొ॥వి.)

**III. వ్యాకరణం (టెక్స్‌బుక్‌నుండి) (15 మా.)**

(వ్యతిరేక వాక్యాలు, సంక్లిష్ట వాక్యాలు, సంయుక్తవాక్యాలు, కర్తరి, కర్మణి వాక్యాలు, ప్రత్యక్ష కథనం, పరోక్ష కథనం, జాతీయాలు, స్వంతవాక్యాలు)

**సూచన :** పై పేపర్లను పరిశీలించి మీయొక్క సలహాలు, సూచనలను రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధనాసంస్థవారికి పంపగలరు. **Email : apscert@yahoo.com**

# పదవ తరగతి యూనిట్ పరీక్ష

# భారత్వ పట్టికలు

# మరియు

# నమూనా ప్రశ్నపత్రం

# తెలుగు

## (ప్రథమభాష)

# పరీక్షలవారీ పాఠ్యాంశాల విభజన

| పరీక్షలు | పరీక్ష జరిగే నెల | పరీక్షకు వచ్చే పాఠాల పేర్లు |
|---|---|---|
| Unit-I | July | 1. వెన్నెల<br>2. ధన్యుడు<br>3. మాతృభావన |
| Unit-II | August | 4. జానపదుని జాబు<br>5. శతక మధురిమ<br>బాలకాండం (ఉపవాచకం) |
| మూడు నెలల పరీక్షలు | September/October | 1వ పాఠం నుంచి 7వ పాఠం వరకు<br>1. వెన్నెల 6. నేనెరిగిన బూర్గుల<br>2. ధన్యుడు 7. నగరగీతం<br>3. మాతృభావన బాలకాండం<br>4. జానపదుని జాబు అయోధ్య కాండం } ఉపవాచకం<br>5. శతక మధురిమ |
| Unit-III | November | 8. యక్షుడి అప్పు<br>9. బసవేశ్వర పరిణయం<br>10. మాప్రయత్నం<br>అరణ్యకాండం (ఉపవాచకం) |
| ఆరు నెలల పరీక్షలు | December/January | 1వ పాఠం నుంచి 12వ పాఠం వరకు<br>11. మాణిక్యవీణ<br>12. గోరంతదీపాలు<br>బాల, అయోధ్య, అరణ్య, కిష్కంధకాండలు (ఉపవాచకం) |
| Unit-IV | February | 13. భిక్ష<br>14. చిత్రగ్రీవం<br>సుందరకాండం, యుద్ధకాండం (ఉపవాచకం) |
| పబ్లిక్ పరీక్షలు | | మొత్తం 14 పాఠ్యాంశాలు మరియు ఉపవాచకం |

## యూనిట్ మార్కులు - 25

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 8 | 32% |
| 2. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 10 | 40% |
| 3. | భాషాంశాలు | 7 | 28% |
| | మొత్తం | 25 | 100% |

## పాఠ్య భారత్వ పట్టిక

| క్ర.సం. | పాఠ్యాంశాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | పద్యం | 9 | 36% |
| 2. | గద్యం | 9 | 36% |
| 3. | భాషాంశాలు | 7 | 28% |
| | మొత్తం | 25 | 100% |

## ప్రశ్నల కాఠిన్యతా భారత్వ పట్టిక

| క్ర.సం. | కాఠిన్యతా స్థాయి | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | కఠినం | 5 | 20% |
| 2. | సామాన్యం | 15 | 60% |
| 3. | సులభం | 5 | 20% |
| | మొత్తం | 25 | 100% |

## ప్రశ్నానురూప భారత్వ పట్టిక

| క్ర.సం. | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 1 | 4 | 4 | 16% |
| | | 2 | 5 | 10 | 40% |
| 2. | లఘు సమాధాన ప్రశ్నలు | | | | |
| 3. | లక్ష్యాత్మక ప్రశ్నలు | 11 | 11 | 11 | 44% |
| | మొత్తం | | 25 | 25 | 100% |

# యూనిట్ - Blue Print

| క్ర.సం. | విద్యాప్రమాణాలు → | అవగాహన - ప్రతిస్పదన | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత | | | భాషాంశాలు | | | మొత్తం | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పాఠ్యాంశాలు | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య |
| 1. | పద్యం | $(1)^{4}$ | | | $(1)^{5}$ | | | | | | $(2)^{9}$ | | |
| 2. | గద్యం | | | $(4)^{1}$ | $(1)^{5}$ | | | | | | $(1)^{5}$ | | $(4)^{1}$ |
| 3. | భాషాంశాలు | | | | | | | | | $(7)^{1}$ | | | $(7)^{1}$ |
| | | 4 | | 4 | 10 | | | | | 7=25 | 14 | + | 11= 25 |

# TELUGU, Unit-I

**(First Language)**

**Part A and B**

**Time : 1 hour** **Maximum Marks : 25**

**I. అవగాహన ప్రతిస్పందన** (8 మా)

అ) కింది పద్యమునకు ప్రతిపదార్థములను రాయండి. 4మా.

శివరాజంతట మేల్కుసుంగుఁదెరలో – స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁ బోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱఁగఁ జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవ భుజంగమ పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ!"

ఆ) కింది పేరా చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4మా

సమాజానికి టీచర్లపట్ల ఉన్న దృక్పథం చాలా విచిత్రమైనది. ఒక్కో సందర్భంలో ఒక్కో రకంగా పరస్పర విరుద్ధంగా ఇది ఉంటుంది. సాంప్రదాయకంగా చూస్తే మన సమాజంలో టీచరంటే దేవుడి తర్వాత దేవుడంతటివాడు. నిస్వార్థ, నిరాడంబర ఆదర్శజీవి. జ్ఞానప్రసారం తప్ప అతనికి మరో వ్యాపకం ఉండదు. భిన్న సంస్కృతుల నుండి, విభిన్న వాతావరణాల నుండి, వివిధ ఆర్థిక స్థితిగతులనుండి వచ్చిన పిల్లలందర్నీ ఒకేస్థాయికి తీసుకొని రావాలి.

1. సాంప్రదాయకంగా సమాజం టీచరు గురించి ఏమనుకుంటుంది?
2. నిరాడంబరత అంటే ఏమిటి?
3. ఎలాంటి పిల్లలు బడికి వస్తారు?
4. టీచరు బాధ్యత ఏమిటి?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** (10 మా)

అ) కింది ప్రశ్నలలో ఒకదానికి జవాబు రాయండి. 1 × 5 = 5మా

1. ఎఱ్ఱనకవి చంద్రోదయాన్ని వర్ణించిన విధం సొంతమాటల్లో రాయండి.
2. చూడాకర్ణుని మాటలపై మీ అభిప్రాయాలను రాయండి.

ఆ) కింది వానిలో ఒకదానికి సమాధానం రాయండి. 1 × 5 = 5మా

1. శివాజీ గొప్పతనాన్ని వివరిస్తూ మీ మిత్రునకు లేఖ రాయండి.

2. హిరణ్యకునికి – మంథరునికి మధ్య మాటలను "సంభాషణ"ల రూపంలో రాయండి.

**III. భాషాంశాలు** (7 మా)

కింది ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి. 4 × 1 = 4మా

1. మా పెరట్లో మామిడి భూరుహముల ఫలాలు చాలా మధురం. (గీతగీసిన పదం అర్థం)

   అ) తీగ ఆ) చెట్టు ఇ) భూమి ఈ) పొద ( )

2. వివేకము లేనివాడు ( )

   అ) వివేకవంతుడు ఆ) బుద్ధిమంతుడు ఇ) అవివేకి ఈ) వివేకి

3. పున్నమినాడు వెన్నెలవెల్లి పాలసముద్రంలా ఉంటుంది. (కింది వాక్యాల ఆధారంగా గీతగీసిన పదం నానార్థాలు) ( )

   అ) వరద సమయంలో నదీప్రవాహం ఎక్కువగా ఉంటుంది

   ఆ) గురుశిష్య పరంపరకు రామకృష్ణ వివేకానందులే ఆదర్శం

4. నేరస్తులను న్యాయశాస్త్రం శిక్షిస్తుంది. (గీతగీసిన పదానికి వికృతి) ( )

   అ) శబ్దం ఆ) చట్టం ఇ) శ్రేష్ఠం 4) వస్త్రం

కింది వానిని సరైన విధంగా పూరించండి. 3 × 1 = 3మా

1. మృదువైనదీ, మధురమైనది (సమాసపదం) ..................................

2. సరసపుమాట – (సంధి విడదీయండి) ..................................

3. అనృతమాడుటకంటె మౌనము మేలు. (ఆధునిక వచనం)

   జ : ...............................................................

# ప్రథమభాష – తెలుగు

## పేపరు – I సిలబస్ – 50 మార్కులు

**PART-A - 35 మార్కులు**

తెలుగు వాచకంలో పద్య, గద్య భాగాలు : వీనిలో

1. అవగాహన ప్రతిస్పందన
2. వ్యక్తీకరణ – సృజనాత్మకత

**PART-B - 15 మార్కులకు – భాషాంశాలు**

**వాచకం ఆధారంగా పదజాలం :** పర్యాయపదాలు, నానార్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, ప్రకృతి వికృతులు.

**వాచకం ఆధారంగా వ్యాకరణాంశాలు :** సంధి, సమాసం, అలంకారాలు, ఛందస్సు పద్యలక్షణాలు.

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 15 | 30% |
| 2. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 20 | 40% |
| 3. | భాషాంశాలు | 15 | 30% |
| | మొత్తం | 50 | 100% |

## విషయ భారత్వ పట్టిక

| క్ర.సం. | విషయం | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | పద్యం | 20 | 40% |
| 2. | గద్యం (స్వీయరచన) | 15 | 30% |
| 3. | భాషాంశాలు | 15 | 30% |
| | మొత్తం | 50 | 100% |

# ప్రశ్నానురూప భారత్వ పట్టిక

| క్ర.సం. | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 2 | 5 | 10 | |
| | | 2 | 6 | 12 | 44% |
| 2. | లఘు సమాధాన ప్రశ్నలు | 4 | 2 | 8 | 16% |
| 3. | లక్ష్యాత్మకప్రశ్నలు వ్యాకరణం | 11 | 1 | 11 } | 30% |
| | | 2 | 2 | 4 } | |
| | పేరాగ్రాఫ్‌ప్రశ్న | 5(1) | 5 | 5 | 10% |
| | మొత్తం | 28 | | 50 | 100% |

# ప్రశ్నల కాఠిన్యతా భారత్వ పట్టిక - పేపరు - I

| క్ర.సం. | కాఠిన్యతా స్థాయి | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | కఠినం | 15 | 30% |
| 2. | సామాన్యం | 20 | 40% |
| 3. | సులభం | 15 | 30% |
| | మొత్తం | 50 | 100% |

## Paper - I Blue Print ప్రథమభాష

| | విద్యాప్రమాణాలు → | అవగాహన - ప్రతిస్పందన | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత | | | భాషాంశాలు | | | మొత్తం | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్ర.సం. | పాఠ్యాంశాలు | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య |
| 1. | పద్యం | $(2)^{5}$ | | | $(1)^{6}$ | $(2)^{2}$ | | | | | $(3)^{16}$ | $(2)^{2}$ | |
| 2. | గద్యం | | | $(5)^{1}$ | $(1)^{6}$ | $(2)^{2}$ | | | | | $(1)^{6}$ | $(2)^{2}$ | $(5)^{1}$ |
| 3. | భాషాంశాలు | | | | | | | | | $(2)^{2}$ $(11)^{1}$ | | | $(15)^{1}$ |
| | | 10 | | 5 | 12 | 8 | | | | 15 | 22 | 8 | 20 = 50 |

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల మాదిరి ప్రశ్నపత్రము

## తెలుగు పేపర్-I (ప్రథమ భాష)

**(First Language)**

**Part A and B**

**సమయం : గం॥ 2.30 ని॥** **మొత్తం మార్కులు : 50**

***Instructions :***

1. Answer the questions under **Part A** on a separate answer book.
2. Write the answers to the questions under **Part B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part A.**

---

### పార్ట్-A

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1.** క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థం రాయండి. (5 మా)

అ) శివరాజంతటమేల్మొసుంగుఁదెరలో - స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁబోలునాయవనీకాంతరత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱఁగఁ జూచి పల్కె "వనితారత్నంబులే భవ్యహైం
దవ భుజంగమ పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమ్!"

ఆ) "సిరిలేకైన విభూషితుండెయయిభాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదావతి కేలనీగి చెవులందు న్విన్కివక్త్రంబునన్
స్థిరసత్యోక్తి భుజంబులన్విజయమున్జిత్తంబున న్సన్మనో
హరసౌజన్యముగల్గిన న్సురభిమల్లా! నీతివాచస్పతీ!"

2. కింది పద్యాలలో ఒకదానిని పూరించి భావాన్ని రాయండి. 5మా.

ఇ) అనయముదోషమే ..........................................
..............................................................
..............................................................
.............................. అఖిలాండపతీ! శ్రియఃపతీ!

ఈ) ఆ కంఠంబుగ నిష్ఠ ..........................................
..............................................................
..............................................................
.............................. ప్రక్రముల్ తాపసుల్ !

3. కింది గద్యభాగాన్ని చదవండి. (5) ఐదు ప్రశ్నలు తయారుచేయండి. 5మా.

చంటి పక్షులు ఎదిగి వచ్చే సమయంలో వాటి గూళ్ళలో మరీ ఎక్కువగా మెత్తటి దూదీ, పీచు లాంటి పదార్థాలను ఉంచగూడదు. వాటిని తగు మోతాదులోనే ఉంచాలి. లేకపోతే గూడు మరీ వెచ్చనైపోతుంది. అరకొర జ్ఞానపు పావురాల పెంపకందారులు పిల్లపక్షులు ఎదిగే సమయంలో తమ శరీరం నుంచే చాలా మోతాదులో వెచ్చదనాన్ని విడుదల చేస్తాయన్న విషయం గ్రహించరు. ఈ సమయంలో పావురాల గూళ్ళను మరీ తరచుగా శుభ్రం చెయ్యటం కూడా మంచిదికాదు. తల్లిపక్షి, తండ్రిపక్షి ఆచి తూచి గూటిలో ఉంచే ప్రతి వస్తువూ పిల్లపక్షి సుఖసౌకర్యాలకు దోహదం చేస్తాయి.

## II. స్వీయరచన

1. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. $4 \times 2 = 8$

అ) కవి వెన్నెలను వర్ణించడానికి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో రాయండి.

ఆ) నగర జీవితం పట్ల ప్రజలు ఆకర్షింపబడటానికి కారణాలు ఏవి?

ఇ) పరవస్తు చిన్నయసూరి గురించిన విషయాలు వివరించండి.

ఈ) 'మాణిక్యవీణ' పాఠ్యాంశ నేపథ్యాన్ని గురించి రాయండి.

2. కింది వానిలో ప్రతి భాగంలో కనీసం ఒక ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానం రాయండి. $2 \times 6 = 12$

అ) శివాజీ వ్యక్తిత్వంలోని విశేషాలను, స్త్రీల పట్ల అతను చూపిన ఔదార్యాన్ని విశ్లేషించండి.

(లేదా)

బసవేశ్వరుని వివాహం జరిగిన విధానాన్ని వివరించండి.

ఆ) "పల్లెటూళ్ళు" ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీనితో మీరు ఏకీభవిస్తారా! మీ సమాధానాన్ని విశ్లేషించండి.

(లేదా)

శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్యఉన్న పోలికలను, భేదాలను తెల్పండి.

## పార్ట్-B

15 మార్కులు

**III. భాషాంశాలు** (పదజాలం, వ్యాకరణం)

కింది వానికి సరైన జవాబును గుర్తించి బ్రాకెట్లలో రాయండి. $10 \times 1 = 10$

1. రజనీకరబింబం రాత్రిని పగలుగా చేస్తున్నది. ( )
(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి.)
అ) సూర్యబింబం ఆ) చంద్రబింబం
ఇ) ఇంద్రబింబం ఈ) ప్రతిబింబం

2. ఈ సమయంలో యుద్ధమా! మరణమా ! ( )
(గీత గీసిన పదాలకి నానార్థపదం గుర్తించండి)
అ) వర్షం ఆ) కాలం
ఇ) దూరం ఈ) పయనం

3. దినము దినము హితాన్ని కోరాలి (సమాసపదం గుర్తించండి) ( )
అ) ప్రతిదినం ఆ) మరుసటిదినం
ఇ) రేపటిదినం ఈ) ఈదినం

4. శుభములను ఇచ్చువాడు (వ్యుత్పత్యర్థపదం గుర్తించండి) ( )
అ) విష్ణువు ఆ) శివుడు
ఇ) బ్రహ్మ ఈ) వినాయకుడు

5. రూపక సమాసానికి ఉదాహరణ ( )
అ) సాహితీజగత్తు ఆ) చిన్నమూర్తి
ఇ) ముల్లోకాలు ఈ) అగ్నిభయం

6. అభ్యంతరం పదాన్ని విడదీయండి. ( )
అ) అభి+అంతరం ఆ) అభ్య+అంతరం
ఇ) అభ+అంతరం ఈ) అభి+ఈతరం

7. 'గంగాంబ' పదం ఏ సంధి ( )
అ) అకారసంధి ఆ) సవర్ణదీర్ఘసంధి
ఇ) త్రికసంధి ఈ) ఉకారసంధి

8. 'యంత్రం' పదానికి వికృతిపదం గుర్తించండి. ( )
అ) మంత్రం ఆ) పంతం
ఇ) జంత్రం ఈ) పతనం

9. "మానవా! నీ ప్రయత్నం మానవా!" ఈ వాక్యంలో ఏ అలంకారం ఉంది ( )

అ) యమకం ఆ) వృత్త్యానుప్రాస

ఇ) ఛేకానుప్రాస ఈ) అంత్యానుప్రాస

10. 'స, జ, భ, జ, జ, జ, ర' గణాలు ఏ పద్యపాదానికి చెందినవి. ( )

అ) మత్తేభం ఆ) శార్దూలం

ఇ) చంపకం ఈ) ఆటవెలది

11. పట్టుగనీశ్వరుండు తనపాలిటనుండి పుడిచ్చినంతలో – ఈ పాదంలో గురు, లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో పేర్కొనండి. 2మా.

12. "శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ" ఈ వాక్యంలోని అలంకారం గుర్తించి, లక్షణాలు రాయుము. 2మా.

13. మేము కొత్త ఇల్లు కట్టాం. ఆ గృహం చిన్నదైనా చాలా బాగుంది. మా నికేతనమునకు అందరినీ ఆహ్వానిస్తున్నాము. (ఈ వాక్యంలోని పర్యాయపదాలు గుర్తించండి.) 1మా.

# ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - తెలుగు (ప్రథమభాష)

## పేపర్-I పార్ట్ A & B = 35 + 15 = 50

| ప్రశ్న సంఖ్య | విద్యాప్రమాణాలు | ప్రశ్నల రకం | మార్కులు | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|---|
| I | అవగాహన - ప్రతిస్పందన | | **15** | |
| | | అ) ప్రతిపదార్థం | 5 | ★ (నక్షత్ర) గుర్తు గల పద్యాలు |
| | | ఆ) పద్యపూరణం భావలేఖనం | 5 | ★ (నక్షత్ర) గుర్తు గల పద్యాలు |
| | | ఇ) పరిచితగద్యం | 5 | గద్యభాగ పాఠ్యాంశం నుండి (కీలకపదాలు గుర్తించుట, ప్రశ్నలకు జవాబులు రాయుట, సంధి, సమాస పదాలను గుర్తించుట, కవిభావన) |
| II | స్వీయరచన | | **20** | |
| | | అ) లఘుప్రశ్నలు | 8 | లఘుప్రశ్నలలో ఒక ప్రశ్న కవి/రచయిత/నేపథ్యం నుండి తప్పనిసరిగా ఉండాలి. మిగిలినవి పాఠ్యాంశాలనుండి ఇవ్వాలి. (పద్య, గద్య భాగాలు) |
| | | ఆ) వ్యాసప్రశ్నలు | 12 | పద్యభాగం రెండు ప్రశ్నలలో ఒకటి గద్యభాగం రెండు ప్రశ్నలలో ఒకటి రాయవలెను. (అంతర్గత ఎంపిక ఆధారంగా ఇవ్వాలి) |
| III | భాషాంశాలు | | **15** | |
| | అ) పదజాలం | లక్ష్యాత్మక ప్రశ్నలు | 5 | అర్థాలు/పర్యాయపదాలు/నానార్థాలు/ప్రకృతి, వికృతులు/వ్యుత్పత్త్యర్థాలు (పాఠ్యపుస్తకంలోని "పదజాలం" అభ్యాసాలను పరిశీలించి ఆయా విధానాలను ఎన్నుకోవాలి) బహుళైచ్ఛిక ప్రశ్నలు ఇవ్వవచ్చును. |
| | ఆ) వ్యాకరణ అంశాలు | లక్ష్యాత్మక ప్రశ్నలు | 10 | సంధులు/సమాసాలు/ఛందస్సు/అలంకారాలకు సంబంధించిన ప్రశ్నలు. (పాఠ్యపుస్తకంలోని "వ్యాకరణాంశాల" అభ్యాసాలను పరిశీలించి ఆయా విధానాలను ఎన్నుకోవాలి). బహుళైచ్ఛిక ప్రశ్నలు ఇవ్వవచ్చును |

## ప్రశ్నానురూప విశ్లేషణ

### ప్రథమభాష - తెలుగు - పేపర్-I పార్ట్-బి ప్రశ్నపత్రం

I. **పదజాలం :** పదజాలం నుండి అర్థాలు, పర్యాయపదాలు, నానార్థాలు, ప్రకృతి-వికృతులు (తెలుగు వాచకంలోని అభ్యాసాల ఆధారంగా పాఠ్యాంశాలలోనివి ఇవ్వవలెను)

1. **అర్థం :** వాక్యరూపంలో ఇచ్చి, గీత గీసిన పదాలని బహుళైచ్ఛికరూపంలో గుర్తించునట్లు ఇవ్వవలెను.
2. **నానార్థం :** వాక్యరూపంలో ఇచ్చి, గీత గీసిన పదాలకు బహుళైచ్ఛిక రూపంలో గుర్తించునట్లు ఇవ్వవలెను.
3. **వ్యుత్పత్త్యర్థం :** వాక్యరూపంలో ఇచ్చి బహుళైచ్ఛిక రూపంలో గుర్తించునట్లు ఇవ్వవలెను.
4. **పర్యాయపదం :** వాక్యరూపంలో ఇచ్చి గుర్తించి గీత గీయుము అని ఇవ్వవలెను.
5. **ప్రకృతి-వికృతి :** వాక్యరూపంలో ఇచ్చి, గీత గీసిన పదాలకు బహుళైచ్ఛిక రూపంలో గుర్తించునట్లు ఇవ్వవలెను.

II. **వ్యాకరణాంశాలు :** సంధులు, సమాసాలు, ఛందస్సు, అలంకారాలకు సంబంధించిన ప్రశ్నలను బహుళైచ్ఛిక రూపంలో ఇవ్వవలెను. పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను పరిశీలించి ఆయా విధానాలు ఎన్నుకొని ఇవ్వాలి.

6. **సంధి :** సంధిపదాన్ని విడదీసిన రూపం, సంధి పేరు గుర్తించుట బహుళైచ్ఛిక రూపంలో ఇవ్వవలెను.
7. **సమాసం :** సమాసానికి ఉదాహరణ, సమాసపదం గుర్తించుట బహుళైచ్ఛిక రూపంలో ఇవ్వవలెను.
8. **అలంకారం :** ఒక పద్యపాదం ఇచ్చి అందులోని అలంకారాన్ని గుర్తించుట బహుళైచ్ఛిక రూపంలో ఇవ్వవలెను.
9. **వృత్తాలలోని గణాలు :** గణాలు ఇచ్చి ఏ పద్యపాదమో గుర్తించుట, బహుళైచ్ఛిక రూపంలో ఇవ్వవలెను.
10. **గణవిభజన :** పద్యపాదాన్ని ఇచ్చి గురు లఘువులు గుర్తించుట, ఏ పద్యపాదమో పేర్కొనాలి.
11. **అలంకారం :** ఒక పద్యపాదంగాని, చిన్నపద్యంగాని ఇచ్చి ఏ అలంకారముందో గుర్తించి, సమన్వయం చేయాలి.

# ప్రథమభాష - తెలుగు

## పేపరు - II సిలబస్ - 50 మార్కులు

**PART-A - 35 మార్కులు**

1. ఉపవాచకం - అవగాహన - స్వీయరచన
2. సాధారణాంశాలు :- అవగాహన -సృజనాత్మకతాంశాలు

**PART-B - 15 మార్కులకు - భాషాంశాలు**

1. **పదజాలం :** సొంతవాక్యాలు
2. **వ్యాకరణాంశాలు :** వాక్యాలు - రకాలు

## విషయ భారత్వ పట్టిక

### పేపర్-II

| క్ర.సం. | పాఠం / విషయం | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | పద్యం (అపరిచిత పద్యం) | 5 | 10% |
| 2. | గద్యం (అపరిచిత గద్యం - సృజనాత్మకత) | 15 | 30% |
| 3. | భాషాంశాలు | 15 | 30% |
| 4. | ఉపవాచకం (అవగాహన - స్వీయరచన) | 15 | 30% |
| | మొత్తం | 50 | 100% |

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

### పేపర్-II

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 15 | 30% |
| 2. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 20 | 40% |
| 3. | భాషాంశాలు | 15 | 30% |
| | మొత్తం | 50 | 100% |

## ప్రశ్నరూప భారత్వ పట్టిక

### పేపర్-II

| క్ర.సం. | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 1 | 6 | 6 | 12% |
| | | 2 | 5 | 10 | 20% |
| 2. | లఘు సమాధాన ప్రశ్నలు | 2 | 2 | 4 | 8% |
| 3. | లక్ష్యాత్మక ప్రశ్నలు | | | | |
| | వ్యాకరణాంశాలు | 2<br>11 | 2<br>11 | 4<br>11 | 60% |
| | పేరాగ్రాఫ్ ప్రశ్నలు - 3 | 15 | 15 | 15 | |
| | మొత్తం | 33 | | 50 | 100% |

## ప్రశ్నల కాఠిన్యతా భారత్వ పట్టిక

### పేపర్-II

| క్ర.సం. | కాఠిన్యతా స్థాయి | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | కఠినం | 15 | 30% |
| 2. | సామాన్యం | 20 | 40% |
| 3. | సులభం | 15 | 30% |
| | మొత్తం | 50 | 100% |

# Paper - II ప్రథమభాష

| క్ర.సం. | విద్యాప్రమాణాలు → | అవగాహన - ప్రతిస్పందన | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత | | | భాషాంశాలు | | | మొత్తం | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పాఠ్యాంశం | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య |
| 1. | అపరిచిత పద్యం | | | $(5)^1$ | | | | | | | | | 5 |
| 2. | అపరిచిత గద్యం &<br>సృజనాత్మకత | | | $(5)^1$ | <br>$(2)^5$ | | | | | | <br>10 | | 5 |
| 3. | భాషాంశాలు | | | | | | | | | $(2)^2$<br>$(11)^1$ | | | 4<br>11 |
| 4. | ఉపవాచకం | $(1)^5$ | | | $(1)^6$ | $(2)^2$ | | | | | 5+6<br>= 11 | 4 | |
| | | 5 | | 10 | 16 | 4 | | | | 15 | 21 | 4 | 25 |
| | | | | | | | | | | | | | 21 + 4 + 25 = 50 |

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల మాదిరి ప్రశ్నపత్రం

## తెలుగు పేపర్-II (ప్రథమ భాష)

### Part A

Time : $2^1/_2$ hour — Marks : 50

***Instructions :***

1. Answer the questions under **Part A** on a separate answer book.
2. Write the answers to the questions under **Part B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part A.**

**పార్ట్-A** **15మా.**

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1.** కింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి. 5 × 1 = 5మా.

అ) శ్రీరాముణ్ణి తోడ్కొని రావలసిందిగా కైకేయి సుమంత్రుణ్ణి ఆజ్ఞాపించింది.

ఆ) తనకు రాజ్యమైనా వనవాసమైనా సమానమేనని ప్రకటించాడు శ్రీరాముడు.

ఇ) దశరథుడు శ్రీరామ పట్టాభిషేక వార్తను తెలపడానికి కైకేయి వద్దకు వచ్చాడు.

ఈ) శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది.

ఉ) శ్రీరాముని మాటలు విన్న దశరథుడు శోకభారంతో స్పృహకోల్పోయాడు.

2. కింది పద్యం చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 × 1 = 5మా.

ఎప్పుడు తప్పులు వెదకెడు
అప్పురుషుని గొల్వగూడదది యెట్లన్నన్
నప్పంబు పడగ నీడను
కప్పవసించిన విధంబు గదరా సుమతీ!

1. నిరంతరం తప్పులు వెతికే వాని సన్నిధి ఎటువంటిది?
2. ఎప్పుడూ తప్పులు వెతికేవాడు ఎలాంటివాడు?
3. ఎవరిని సేవించకూడదు?
4. ఈ పద్యం ఏ శకతం లోనిది?
5. "అప్పురుషుడు" అంటే అర్థం ఏమిటి?

కింది పేరా చదివి సరైన సమాధానాలు గుర్తించండి.

ఆచార్యునకు మూడు అర్హతలుండాలి. విషయం బాగా తెలియాలి. ఆ శాస్త్రార్థం తెలిసిన దానిని ఆచరణలో పెట్టాలి. స్వయం ఆచరణలే విద్యార్థుల జీవితంలోనూ ఆచరించునట్లు చేయాలి. విషయం తెలిస్తే విద్వాంసుడే కాని అతనికి ఆచార్య స్థానం లేదు. శాస్త్రార్థాన్ని జీవితంలో అనుభవించేవాడు 'అనుభావి'. అయినా అతనికి ఆచార్యస్థానం దక్కదు. తన జీవితాన్ని ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉండేటట్లు తనను తాను తీర్చిదిద్దుకోలేనివాడు వట్టి ప్రచారకుడే అవుతాడు. కనుక ఆచార్యునిలో పై మూడు లక్షణాలు ఉంటాయి.

1. ఆచార్యునకు ఎన్ని అర్హతలు ఉండాలి. ( )
   అ) నాలుగు   ఆ) మూడు   ఇ) ఐదు   ఈ) రెండు

2. శాస్త్రం బాగా తెలిసి, ఆచరించి, ఆచరించునట్లు చేయువారు ( )
   అ) అనుభావి   ఆ) ప్రచారకుడు   ఇ) ఆచార్యుడు   ఈ) విద్వాంసుడు

3. 'అనుభావి' అంటే .......... ( )
   అ) శాస్త్రం తెలిసినవాడు   ఆ) శాస్త్రార్థం జీవితంలో అనుభవించేవాడు
   ఇ) తనను తాను తీర్చిదిద్దుకొనేవాడు   ఈ) ఏదీకాదు

4. విషయం తెలిసినవాడు ( )
   అ) ఆచార్యుడు   ఆ) అనుభావి   ఇ) ప్రచారకుడు   ఈ) విద్వాంసుడు

5. విద్యార్థుల జీవితంలోనూ ఆచరించునట్లు చేయవలసినది ( )
   అ) స్వయం ఆచరణలు   ఆ) శాస్త్రార్థాలు తెలుసుకోవడం
   ఇ) శాస్త్రాల ప్రచారం   ఈ) శాస్త్రాల సేకరణ

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

1. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 2 × 2 = 4మా.

   అ) 'విభీషణు'ని స్వభావాన్ని వివరించండి.

   ఆ) "నీ చేతిలో చావడంకన్నా శ్రీరాముని చేతిలో చావడమే నయం" అన్న మారీచుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు?

2. కింది ప్రశ్నకు పది పన్నెండు వాక్యాలలో సమాధానాలు రాయండి. 1×6 = 6

   అ) రామాయణం చదవడం వల్ల వ్యక్తికిగానీ, సమాజానికిగానీ, కలిగే ప్రయోజనమేమి?

   (లేదా)

   సీతాపహరణం జరగడానికి గల పరిస్థితులను విశ్లేషించండి.

3. కింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $2 \times 5 = 10$

అ) వ్యక్తిత్వ, విద్యా, బదిలీ ధృవీకరణ పత్రాలను ఇప్పించవలసినదిగా కోరుతూ ప్రధానోపాధ్యాయులకు లేఖ రాయండి.

ఆ) 'వందేమాతరానికి వందేళ్ళు' పూర్తయిన సందర్భాన్ని గుర్తుచేస్తూ ఒక కరపత్రాన్ని తయారు చేయండి.

ఇ) కాలుష్యంతో నిండిపోతున్న నేటి నగర వాతావరణం గురించి ఒక వ్యాసం రాయండి.

## పేపర్–II

### Part B

**III. భాషాంశాలు**

ఈ క్రింది వాక్యాలకు **ఆధునిక భాషా పరివర్తనం** చేయండి. 2

1. అందుఁ జూడాకర్ణుఁడను పరివ్రాజకుఁడు గలడు.
2. నీయంత వాడు కటకటంబడి శపియింపదలంచునే?

ఈ క్రింది కర్తరి వాక్యాన్ని **కర్మణి** వాక్యంగా మార్చండి. 1

3. ప్రతివాళ్లు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని.

ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని **పరోక్ష కథనంగా** మార్చి రాయండి. 2

4. "నేను, నా పేరు, మావూరు అంతా ఒకటే" అని రామగిరి చెప్పాడు.

ఈ క్రింది జాతీయాలను వివరించండి. 2

5. కాలక్షేపం 6. గుండెలు బరువెక్కడం

ఈ క్రింది పదాలను సందర్భాన్ననుసరించి ఎలా ఉపయోగించాలో గ్రహించి వాక్యప్రయోగం చేయండి.

7. ధర్మవిధి 8. అగ్రతాంబూలం 3

9. శ్రద్ధాసక్తులు

ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములను గుర్తించుము. 5

10. నాకు క్రికెట్ ఆడటం చాలా ఇష్టం............ దీనికి వ్యతిరేక వాక్యం ఏది ( )

అ) నాకు క్రికెట్ ఆడటం చాలా ఇష్టం లేదు.

ఆ) నాకు క్రికెట్ ఆడటం అయిష్టం.

ఇ) నాకు క్రికెట్ ఆడటం ఇష్టం లేదు.

ఈ) నాకు క్రికెట్ తప్పితే ఇంకేది ఇష్టం లేదు.

11. వర్షాలు కురిస్తే పంటలు పండుతాయి........ ఇది ఏరకమైన సంశ్లిష్ట వాక్యం ( )

అ) చేదర్థక వాక్యం ఆ) అప్యర్థక వాక్యం

ఇ) విధ్యర్థక వాక్యం ఈ) శత్రర్థకం

12. డా. రామకృష్ణారావుగారు ముట్టని, పెంపొందించని క్షేత్రం ఏది లేదు...

ఇది ఏ వాక్యం ( )

అ) సంశ్లిష్ట వాక్యం ఆ) సంయుక్త వాక్యం

ఇ) సామాన్య వాక్యం ఈ) కర్తరి వాక్యం

13. మీరు బయటకు వెళ్లవచ్చు........... ఇది ఏరకమైన సామాన్య వాక్యం ( )

అ) అనుమత్యర్థకం ఆ) సంభావనార్థకం

ఇ) విధ్యర్థకం ఈ) ప్రశ్నార్థకం

14. మీరందరూ బాగా చదవండి.............. ఇది ఏరకమైన సామాన్య వాక్యం ( )

అ) సందేహార్థకం ఆ) ఆత్మార్థకం

ఇ) ప్రేరణార్థకం ఈ) విధ్యర్థకం

# ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - తెలుగు (ప్రథమభాష)

## పేపర్-II పార్ట్ A & B = 35 + 15 = 50

| ప్రశ్న సంఖ్య | విద్యాప్రమాణాలు | ప్రశ్నల రకం | మార్కులు | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|---|
| I | అవగాహన - ప్రతిస్పందన | | 15 | |
| | | అ) సంఘటనలు | 5 | సంఘటనల ఆధారముగా వరుస క్రమంలో పేర్చుట (ఉపవాచకంనుండి) |
| | | ఆ) అపరిచిత పద్యం | 5 | (సరళపద్యం, శతకపద్యం నుండి) బహుళైచ్ఛిక ప్రశ్నలు, ప్రశ్నలకు జవాబులు రాయుట |
| | | ఇ) అపరిచిత గద్యం | 5 | ప్రశ్నలకు జవాబులు, ప్రశ్నల తయారీ, పట్టిక తయారీ |
| II | స్వీయరచన/ సృజనాత్మకత | | 20 | |
| | అ) స్వీయరచన | అ) లఘుప్రశ్నలు | 4 | లఘుప్రశ్నలు - పాత్రస్వభావం, సన్నివేశాలనుబట్టి ఏమి గ్రహించారో ఇవ్వాలి (ఉపవాచకం) |
| | | ఆ) వ్యాసప్రశ్న | 6 | ఉపవాచకం నుండి ఇవ్వవలెను. |
| | ఆ) సృజనాత్మకత | | 10 (2×5) | లేఖ, వ్యాసం, సంభాషణ, కరపత్రం, వర్ణన, ఇంటర్వ్యూ, ప్రశ్నావళి, కథ ఏవైనా మూడుప్రశ్నలు ఇచ్చి రెండింటిని రాయమనాలి. |
| III | వ్యాకరణం | లక్ష్యాత్మక ప్రశ్నలు | 15 | తెలుగు వాచకంలోని అభ్యాసముల ఆధారంగా ఇవ్వవలెను. |
| | అ) పదజాలం | | 5 | జాతీయాలు, సొంతవాక్యాలు |
| | ఆ) వ్యాకరణం | | 10 | ఆధునిక భాషలోకి మార్చుట, కర్తరి, కర్మణి, ప్రత్యక్ష, పరోక్ష, వ్యతిరేక వాక్యము, సంశ్లిష్ట, సంయుక్త, అనుమత్యర్థకం, సంభావన, విధ్యర్థకం, నిషేధార్థకం, సందేహార్థక, ఆత్మార్థకం. |

# ప్రశ్నానురూప విశ్లేషణ

## ప్రథమభాష - తెలుగు - పేపర్-II పార్ట్-బి ప్రశ్నపత్రం

**ప్రశ్నానురూప విశ్లేషణ :** 1 నుండి 9 ప్రశ్నలు రాయమని అడగాలి.

1. 1, 2 ప్రశ్నలు ఆధునిక భాషా పరివర్తనానికి సంబంధించినవి. రెండు వాక్యాలు పాఠ్యపుస్తకము లోనివి ఇచ్చి వాటికి ఆధునిక భాషాపరివర్తనం చేయమని అడగాలి.

2. 3వ ప్రశ్న కర్తరి - కర్మణి వాక్యాలకు సంబంధించినది.

   4వ ప్రశ్న ప్రత్యక్ష-పరోక్ష, లేదా పరోక్ష-ప్రత్యక్ష కథనమునకు సంబంధించినది.

3. 5, 6 ప్రశ్నలు జాతీయాలు రెండు ఇచ్చి రెంటిని వివరించమనాలి.

4. 7, 8, 9 ప్రశ్నలు పదబంధాలు/జాతీయాలు/నుడికారాలు వీటిలో ఏవైన మూడు ఇచ్చి వాక్య ప్రయోగం చేయమని అడగాలి.

5. 10 నుంచి 14 ప్రశ్నలు బహుళైచ్ఛిక ప్రశ్నలుగా ఇవ్వాలి.

   - 10వ ప్రశ్న వ్యతిరేక వాక్యమునకు సంబంధించినది. ఒక వాక్యం ఇచ్చి దానికి వ్యతిరేక వాక్యం గుర్తించమని అడగాలి.
   - 11వ ప్రశ్న సంశ్లిష్ట వాక్యానికి సంబంధించినది. క్త్వార్థం, శత్రర్థం, చేదర్థం, అపనర్థం ఏదైనా ఒకటి ఇచ్చి గుర్తించమని అడగాలి.
   - 12వ ప్రశ్న సంయుక్త వాక్యానికి సంబంధించినది. రెండు సామాన్య వాక్యాలు ఇచ్చి వాటి సంయుక్త వాక్యం లేదా సంయుక్తవాక్యం ఇచ్చి సామాన్య వాక్యాలు గుర్తించమని అడగాలి.
   - 13, 14 ప్రశ్నలు సామాన్య వాక్యాలకు సంబంధించినవి. ప్రశ్నార్థకం/సందేహార్థకం/ ఆశ్చర్యార్థకం/ నిషేదార్థకం/ప్రార్థనార్థకం/సామర్థ్యార్థకం/విధ్యర్థకం/ఆశీరార్థకం/అనుమత్యర్థకం/ నిర్ణయార్థకం వీటిలో ఇచ్చి గుర్తించమని అడగాలి.

# మార్కుల కేటాయింపు (Principles of Valuation)

**జవాబుపత్రాలు దిద్దడానికి మార్గదర్శకాలు**

**సూచనలు :** (i) విద్యార్థి రాసిన అంశాలలో ప్రతిపదార్థం, పద్యపూరణ-భావం, లఘురూప, వ్యాసరూప సమాధానాలలో అక్షరదోషాలకు $\frac{1}{8}$ చొప్పున గరిష్ఠంగా ఒక్కొక్క విభాగానికి 1 మార్కు చొప్పున తగ్గించాలి.

(ii) ఒకేరకమైన అక్షరదోషాన్ని ఎన్నిమార్లు రాసినా, అది ఒక దోషంగానే పరిగణించాలి.

(iii) విషయానుగుణంగా ఉంటే ఒక ప్రశ్నకు కనిష్ఠంగా సగంకంటే ఎక్కువ మార్కులను ఇవ్వాలి.

1. **ప్రతిపదార్థం** - మార్కుల కేటాయింపు

| | | |
|---|---|---|
| అన్వయక్రమం | - | 2 మార్కులు |
| పదాలు - అర్థాలు | - | 3 మార్కులు |
| మొత్తం | - | 5 మార్కులు |

2. **పద్యపూరణం-భావం** - మార్కుల కేటాయింపు

| | | |
|---|---|---|
| పాదభంగం లేకుండా పూరిస్తే | - | 2 మార్కులు |
| భావం సరిగ్గా రాస్తే | - | 3 మార్కులు |
| మొత్తం | - | 5 మార్కులు |

3. అపరిచిత పద్యగద్యాలు, పరిచిత పద్యగద్యాలకు ఇవ్వబడిన ప్రతి అంశానికి (ప్రశ్నకు) ఒక మార్కు.

4. **లఘుప్రశ్నలకు సమాధానాలకు** - మార్కుల కేటాయింపు

| | | |
|---|---|---|
| ● సమాధానంలోని విషయం | - | 2 మార్కులు |
| ● వాక్యనిర్మాణక్రమం | - | 1 మార్కు |
| మొత్తం | - | 3 మార్కులు |

5. **వ్యాసరూపప్రశ్నలకు సమాధానాలకు** - మార్కుల కేటాయింపు

| | | |
|---|---|---|
| ● విషయానికి | - | 4 మార్కులు |
| ● వాక్యనిర్మాణ క్రమానికి | - | 1 మార్కు |
| ● తగిన పదజాలానికి | - | 1 మార్కు |
| మొత్తం | - | 6 మార్కులు |

6. **సంఘటన క్రమంగా వాక్యాలు పేర్చి రాయడం**
   - క్రమంగా రాసిన ఒక్కొక్క వాక్యానికి ఒక మార్కు
   - సరైన క్రమంలో 1 నుండి 5 స్థానాలలో అమర్చిన ప్రతి వాక్యానికి ఒక మార్కు.

## Part B

7. Part 'B' లో ఇవ్వబడిన ప్రతి ప్రశ్నకు సరైన సమాధానానికి 1 మార్కు.

## Part B Telugu Paper - I

15 మార్కులు

**సమాధానపత్రం**

1. ఆ - చంద్రబింబం
2. ఆ - కాలం
3. అ - ప్రతిదినం
4. ఆ - శివుడు (ఈశ్వరుడు)
5. అ - సాహితీజగత్తు
6. అ - అభి + అంతరం
7. ఆ - సవర్ణదీర్ఘసంధి
8. ఇ - జంత్రం
9. అ - యమకం
10. ఇ - చంపకం

11.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| పట్టుగ | నీశ్వరుం | డు తన | పాలిట | నుండి పు | డిచ్చినం | తలో |
| భ | ర | న | భ | భ | ర | వ |

ఉత్పలమాల

12. శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ - లాటాను ప్రాసాలంకారం
జిహ్వ, జిహ్వ అనుపదానికి నాలుక అని అర్థం. శ్రీనాథుని వర్ణించిన నాలుకే నాలుక అని తాత్పర్య భేదం. మిగిలినవి నాలుకలు కాదు అని తాత్పర్యం.
13. మేము కొత్త ఇల్లు కట్టాం. ఆ గృహం చిన్నదైనా బాగుంది. మా నికేతనమునకు అందరినీ ఆహ్వానిస్తున్నాము.
పర్యాయపదాలు : ఇల్లు, గృహం, నికేతనం

## Part B Telugu Paper - II

## సమాధానపత్రం

1. అక్కడ చూడాకర్ణుడు అనే పరివ్రాజకుడు ఉన్నాడు.
2. నీ అంత గొప్పవాడు ఆకలిబాధతో శపించాలని తలుస్తాడా?
3. చరిత్ర సాగిన క్రమం ప్రతివాళ్ళచేత ప్రశ్నించబడింది.
4. తాను, తనపేరు, తమ ఊరు అంతా ఒకటేనని రామగిరి చెప్పాడు.
5. కాలక్షేపం – వృథాగా కాలం గడపడం అనే అర్థంలో ఈ జాతీయాన్ని ఉపయోగిస్తారు.
6. గుండెలు బరువెక్కడం – మిక్కిలి బాధతో ఉండడం అనే అర్థంలో ఈ జాతీయాన్ని ఉపయోగిస్తారు.
7. ధర్మవిధి – తల్లిదండ్రులను ఆదరించడం మన ధర్మవిధి.
8. అగ్రతాంబూలం – ఉద్యోగాలలో తెలివిగలవారికే అగ్రతాంబూలం.
9. శ్రద్ధాసక్తులు – శ్రద్ధాసక్తులు కలవానికే విద్య లభిస్తుంది.
10. ఇ – నాకు క్రికెట్ ఆడటం ఇష్టం లేదు.
11. అ – చేదర్థక వాక్యం.
12. సంయుక్త వాక్యం
13. అ – అనుమత్యర్థకం
14. విధ్యర్థకం

# తెలుగు

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

### (ద్వితీయభాష)

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | అవగాహన – ప్రతిస్పందన | 25 | 25% |
| 2. | వ్యక్తీకరణ – సృజనాత్మకత | 45 | 45% |
| 3. | భాషాంశాలు | 30 | 30% |
| | మొత్తం | 100 | 100% |

## విషయ భారత్వ పట్టిక

### (ద్వితీయభాష)

| క్ర.సం. | పాఠం / విషయం | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | పద్యం | 22 | 22% |
| 2. | గద్యం | 34 | 34% |
| 3. | భాషాంశాలు | 30 | 30% |
| 4. | ఉపవాచకం | 14 | 14% |
| | మొత్తం | 100 | 100% |

## ప్రశ్నరూప భారత్వ పట్టిక

### (ద్వితీయభాష)

| క్ర.సం. | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 1<br>5 | 5<br>6 | 5<br>30 | 35% |
| 2. | లఘు సమాధాన ప్రశ్నలు | 5 | 3 | 15 | 15% |
| 3. | లక్ష్యాత్మక ప్రశ్నలు<br>వ్యాకరణం<br>పేరాగ్రాఫ్ ప్రశ్నలు - 4 | 30<br>4 | 1<br>5 | 30<br>20 | 50% |
| | మొత్తం | | | 100 | 100% |

## ప్రశ్నల కాఠిన్యతా భారత్వ పట్టిక

### (ద్వితీయభాష)

| క్ర.సం. | కాఠిన్యతా స్థాయి | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | కఠినం | 25 | 25% |
| 2. | సామాన్యం | 50 | 50% |
| 3. | సులభం | 25 | 25% |
| | మొత్తం | 100 | 100% |

# ద్వితీయ భాష (తెలుగు) Blue Print

| క్ర.సం. | విద్యాప్రమాణాలు → | అవగాహన - ప్రతిస్పందన | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత | | | భాషాంశాలు | | | మొత్తం | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పాఠ్యాంశాలు | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య |
| 1. | పద్యం | | | $(10)^{1}$ | $(1)^{6}$ | $(2)^{3}$ | | | | | $(1)^{6}$ | $(2)^{3}$ | $(10)^{1}$ |
| 2. | గద్యం | | | $(10)^{1}$ | $(1)^{6}$ $(2)^{6}$ | $(2)^{3}$ | | | | | $(3)^{6}$ | $(2)^{3}$ | $(10)^{1}$ |
| 3. | భాషాంశాలు | | | | | | | | | $(30)^{1}$ | | | $(30)^{1}$ |
| 4. | ఉపవాచకం | $(1)^{5}$ | | | $(1)^{6}$ | $(1)^{3}$ | | | | | $(1)^{5}$ $(1)^{6}$ | $(1)^{3}$ | |
| | | 5 | | 20 | 30 | 15 | | | | 30 | 35 | 15 | 50 =100 |

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నమూనా ప్రశ్నపత్రము

## ద్వితీయ భాష - తెలుగు - పార్ట్-A & B

సమయం : మొత్తం మార్కులు : **100**

***Instructions :***

1. Answer the questions under **Part A** on a separate answer book.
2. Write the answers to the questions under **Part B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part A.**

---

## Part A

**I.** అవగాహన - ప్రతిస్పందన 25మా.

1. కింది పద్యాలలో ఒకదానికి భావం రాయండి. 5 × 1 = 5మా.

అ) జీవులకును "మాతృదేవోభవ" యటంచు
శ్రుతులు, స్మృతులు పలికె శుద్ధముగను
మాతృమూర్తి మించు మఱి దైవమే లేదు
కాళికాంబ! హంస! కాళికాంబ!

ఆ) బలయుతులకు దుర్బలులకు
బలమెవ్వఁడు నీకు నాకు బ్రహ్మాదులకున్
బలమెవ్వఁడు ప్రాణులకును
బలమెవ్వం పట్టి విభుఁడు బలమసురేంద్రా!

2. కింది పేరా చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 × 1 = 5మా.

సంజయా! పాండవులు ఉపప్లావ్యం చేరినట్లు తెలిసింది. నువ్వు రేపు బయలుదేరి వెళ్ళి వారి క్షేమ సమాచారాలు తెలుసుకు రావాలి. అక్కడకు వెళ్ళగానే ధర్మరాజును దర్శించాలి. ఆదర వచనాలతో వారి యోగక్షేమాలు నేను అడిగినట్లు చెప్పాలి.

అ) పాండవులు ఎక్కడికి చేరారు?

ఆ) పై పేరాలోని మాటలు సంజయుడికి ఎవరు చెప్పారు ?

ఇ) ఉపప్లావ్యం చేరాక సంజయుడు ఎవరిని దర్శించాలి?

ఈ) పాండవులతో ఎలా మాట్లాడమన్నాడు?

ఉ) 'దర్శించాలి' అన్న పదానికి అర్థం రాయండి?

3. కింది పద్యం చదివి, సరైన సమాధానాలు గుర్తించండి. 5 × 1 = 5మా.

చేతులారంగ శివుని పూజింపడేని
నోరునొవ్వంగ హరికీర్తి నడువడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
కలుగనేటికి తల్లుల కడుపు చేటు

1. 'కడుపుచేటు' అనే మాటకు అర్థం ........................... ( )
   అ) చెడ్డ కడుపు ఆ) పుట్టుక దండగ ఇ) తల్లులకు బాధ
2. శివపూజ కవి ఎలా చేయమంటున్నాడు ...................... ( )
   అ) ఆరు చేతులతో ఆ) చేతులు నొప్పెట్టేటట్టు ఇ) చేతులతో తృప్తికల్గేటట్లు
3. దయను, సత్యాన్ని ఎట్లా తలచాలి? ( )
   అ) మనసులో ఆ) లోపల ఇ) బయట
4. నోరారా హరికీర్తిని .................................. ( )
   అ) పాడాలి ఆ) పలకాలి ఇ) అరవాలి
5. ఈ పద్యంలో లోనుగా అనగా ........................ ( )
   అ) అప్పు ఆ) లోపల ఇ) బయట

4. కింది పేరా చదివి, పట్టికలో ఇచ్చిన వాక్యాలకు సంబంధించిన పదాలతో పూరించండి.
5 × 1 = 5మా.

బడిపిల్లలకు ఉపాధ్యాయులు, తల్లదండ్రులు తెలుగు పద్యాలను నేర్పించాలి. పద్యాలు నేర్చుకుంటే పిల్లలు బుద్ధిమంతులవుతారు. బంగారు భవిష్యత్తును సృష్టించుకోవడానికి అవి దోహదపడ్తాయి. జ్ఞాపకశక్తిని, సృజనాత్మకతను, భాషానైపుణ్యాన్ని పెంచే శక్తి పద్యానికున్నది. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, చదువుపట్ల ఆసక్తిని పెంచే పద్యం విద్యార్థుల పాలిట కల్పతరువు వంటిది. పిల్లలు గొప్పవాళ్ళు కావాలని కోరుకోవడంలో తప్పులేదు కాని, అంతకుమించి బుద్ధిమంతులు కావాలని ఆశించడం ఆరోగ్యదాయకం. మన సాహిత్యంలో ఆణిముత్యాల వంటి పద్యాలకు కొదవలేదు.

| వ.సం. | వాక్యాలు | సంబంధించిన పదాలు |
|---|---|---|
| 1. | పద్యాలు నేర్చుకుంటే పిల్లలు | 1. ........................... |
| 2. | విద్యార్థుల పాలిటి కల్పతరువు | 2. ........................... |
| 3. | మన సాహిత్యంలో ఇటువంటి పద్యాలకు కొదువలేదు | 3. ........................... |
| 4. | పిల్లలు బుద్ధిమంతులు కావాలని ఆశించడం | 4. ........................... |
| 5. | బడిపిల్లలకు తెలుగు పద్యాలను నేర్పించాల్సినవారు | 5. ........................... |

5. కింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి.

అ) యుక్తవయస్సు రాగానే గౌతమునికి యశోధరతో పెళ్ళయింది.

ఆ) రాణి మహామాయాదేవి గర్భం ధరించింది.

ఇ) సిద్ధార్థుడు దినదిన ప్రవర్ధమానుడై మహామేధావి అయినాడు.

ఈ) సిద్ధార్థుడు తన పినతల్లి మహాప్రజాపతి పెంపకంలో పెరిగాడు.

ఉ) బాధలు, దుఃఖాల పరిష్కారాలు అన్వేషిస్తూ రేయింబవళ్ళు సిద్ధార్థుడు గడిపేవాడు.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత 45మా.

అ. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి.

5×3 = 15మా.

1. పరహితునకు ఎదురులేదని ఎందుకన్నారు?
2. "తల్లి దైవంతో సమానం" అంటారు. ఎందుకు?
3. రాయబారం అంటే ఏమిటి? రాయబారికి ఉండాల్సిన లక్షణాలేంటి?
4. క్రయపత్రం అంటే ఏమిటి? ఏ సందర్భంలో దీనిని ఉపయోగిస్తారు?
5. "షహనాయ్" వాయిద్య పరికరం గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

ఆ. కింది ప్రశ్నలకు ఏడు లేదా ఎనిమిది వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 6 = 18

1. 'అతిథి దేవోభవ' - దీనిని సమర్థిస్తూ రాయండి.

(లేదా)

'మనిషీ మనిషీ' కవిత సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

2. మూగజీవాలమీద ఎందుకు ప్రేమ చూపించాలి?

(లేదా)

జానపద నృత్య సంగీతాలు ఎందుకు గొప్పవి?

3. తానాషా, రామలక్ష్మణుల సంభాషణ ద్వారా మీరేం గ్రహించారు?

(లేదా)

ఎం.ఎస్. సుబ్బులక్ష్మి చేసిన 'సంగీత సేవ'ను వివరించండి.

ఇ) కింది ప్రశ్నలలో రెండింటికి సమాధానాలు రాయండి. 2 × 6 = 12 మా.

1. చదువులో వెనుకబడిన మిత్రుని చదువులో ప్రోత్సహిస్తూ లేఖ రాయండి.
2. సంజయ రాయభార ఘట్టాన్ని "సంభాషణల రూపం"లో రాయండి.
3. వరకట్నం వద్దని చెబుతూ "కరపత్రం" తయారుచేయండి.

# ద్వితీయభాష – తెలుగు

## Part B

**I. భాషాంశాలు** 30 మా.

అ) కింది వానిలో గీత గీసిన పదానికి సమానార్థక పదాన్ని గుర్తించండి. 5 × 1 = 5 మా.

1. పర <u>హితం</u> కోరేవాడే మహాత్ముడు. ( )

   ఎ) సహాయం బి) మేలు సి) కీడు

2. ప్రాణులను హింసించుట మహా<u>దురితం</u> ( )

   ఎ) పుణ్యం బి) సంతోషం సి) పాపం

3. విద్యార్థులు పాఠాలను <u>ఆకళింపు</u> చేసుకోవాలి. ( )

   ఎ) అవగాహన బి) అపార్థం సి) మననం

4. సచిన్‌కు క్రికెట్‌లో <u>కౌశలం</u> ఎక్కువ. ( )

ఎ) వేగం బి) నేర్పరితనం సి) కీర్తి

5. అందరికీ <u>ఫణి</u> ని చూస్తే భయం ( )

ఎ) తేలు బి) పులి సి) పాము

ఆ) కింది వాక్యాలలో ఒకే అర్థం కలిగిన పదాలను గుర్తించి రాయండి. 2 × 1 = 2మా.

1. పల్లెలు ప్రకృతి అందాలకు పట్టుకొమ్మలు అనేది నేడు గ్రామాల్లో కనిపించడంలేదు.

జ. ............................., .............................

2. చెట్ల మీద ఆడుకునే వానరాలను మరికొన్ని మర్కటాలు తరుముతున్నాయి.

జ. ............................., .............................

ఇ) కింది వాక్యాలలో ప్రకృతి – వికృతులను గుర్తించి రాయండి. 2 × 1 = 2మా.

1. 'అమ్మా బిచ్చం' అని భిక్షగాడు అడిగాడు.

జ. ............................., .............................

2. వృద్ధుల ఆశ్రమంలో పెద్దలుంటారు.

జ. ............................., .............................

ఈ) కింది వాక్యాలలో ఏవైనా మూడింటికి సొంతవాక్యాలు రాయండి. 3 × 1 = 3మా.

1. జయాపజయాలు : ...................................................................

2. ఆభరణాలు : ...................................................................

3. ఆటపట్టు : ...................................................................

4. చొచ్చుకొనిపోవు : ...................................................................

5. అపకీర్తి : ...................................................................

ఉ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలయొక్క వ్యతిరేక పదాలతో సొంతవాక్యాలు రాయండి.

3×1 = 3

1. <u>అపజయం</u> వచ్చిందని కృంగిపోకూడదు.

జ. ...................................................................

2. నిజం నిప్పులాంటిది

 జ. ......................................................................

3. నరేష్ స్థిమితంగా కూర్చున్నాడు.

 జ. ......................................................................

ఊ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అడిగిన విధంగా జవాబులు రాయండి. 5 × 1 = 5

1. ఆమె కు పువ్వులంటే చాలా ఇష్టం (ఏ భాషాభాగం)

 జ. ..................................................................

2. నేను కలంతో రాస్తున్నాను. (ఏ విభక్తి)

 జ. ..................................................................

3. శ్రీను రోజూ దేవాలయానికి వెళతాడు. (ఏ సంధి)

జ. ..................................................................

4. సెరినా, వీనస్‌లు అక్కచెల్లెళ్ళు (ఏ సమాసం)

 జ. ..................................................................

5. మేము మొన్న అరకులోయకు వెళ్ళాము. (ఏ పురుష)

 జ. ..................................................................

ఋ) కింది వాటిని జతపరచండి. 5 × 1 = 5మా

| | | | |
|---|---|---|---|
| 1. నేను పాట పాడగలను | ( ) | అ) | కర్మణి వాక్యం |
| 2. సుశీల భోజనం చేసి నిద్రపోయింది | ( ) | ఆ) | నిషేధార్థక వాక్యం |
| 3. వ్యాసునిచే భారతం రాయబడింది | ( ) | ఇ) | అనుమత్యర్థక వాక్యం |
| 4. చెడుపనులు చేయవద్దు | ( ) | ఈ) | సామర్థ్యార్థక వాక్యం |
| 5. మీరు లోపలికి రావచ్చు | ( ) | ఉ) | సంశ్లిష్ట వాక్యం |

ఋ) కింది పాదాల్లో అలంకారాన్ని గుర్తించండి. 1మా.

బుడి బుడి నడకల పిల్లలం
చిట్టి పొట్టి మాటల జల్లులం
కల్మషమెరుగని మల్లెలం
ఆనందపు హరి విల్లులం

1) అంత్యప్రాస 2) ఆదిప్రాస 3) లాటానుప్రాస

ఎ. అమ్మా! అమ్మమ్మ, మమ్ము రమ్మంది – దీనిలో ఏ అలంకారం ఉంది. 1మా.

ఏ. కింది పదాలకు గురు లఘువులు గుర్తించి అవి ఏ గణాలో రాయండి. 2మా.

రావయ్యా ఇప్పుడు వెంటనే ఊరికి

ఐ. కింది పద్యంలో ప్రాసాక్షరాలను గుర్తించండి. 1మా.

కొంకని వాడె దాత మిముగొల్చి భజించిన వాడెపోనిరా
తంక మనస్కుడెన్నగను దాశరథీ కరుణాపయోనిధీ

## తెలుగు కాంపోజిట్ కోర్స్

మొత్తం మార్కులు : 80

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | అవగాహన – ప్రతిస్పందన | 25 | 31.25% |
| 2. | వ్యక్తీకరణ – సృజనాత్మకత | 35 | 43.75% |
| 3. | భాషాంశాలు | 20 | 25% |
| | మొత్తం | 80 | 100% |

## విషయ భారత్వ పట్టిక

### (ద్వితీయభాష)

| క్ర.సం. | పాఠం / విషయం | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | పద్యం | 24 | 30% |
| 2. | గద్యం | 22 | 27.5% |
| 3. | భాషాంశాలు | 20 | 25% |
| 4. | ఉపవాచకం | 14 | 17.5% |
| | మొత్తం | 80 | 100% |

## ప్రశ్నరూప భారత్వ పట్టిక

| క్ర.సం. | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 3 | 5 | 15 | 56.25% |
| | | 5 | 6 | 30 | |
| 2. | లఘు సమాధాన ప్రశ్నలు | 2 | 2 | 4 | 8.75% |
| | | 1 | 3 | 3 | |
| 3. | లక్ష్యాత్మక ప్రశ్నలు | | | | |
| | వ్యాకరణం | 20 | 1 | 20 | 35% |
| | గద్యం, పద్యాలనుండి | 8 | 1 | 8 | |
| | మొత్తం | | | 80 | |

## ప్రశ్నల కాఠిన్యతా భారత్వ పట్టిక

| క్ర.సం. | కాఠిన్యతా స్థాయి | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | కఠినం | 20 | 25% |
| 2. | సామాన్యం | 40 | 50% |
| 3. | సులభం | 20 | 25% |
| | మొత్తం | 80 | 100% |

# కాంపోజిట్ కోర్సు Blue Print

| క్ర.సం. | విద్యాప్రమాణాలు → | అవగాహన - ప్రతిస్పందన | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత | | | భాషాంశాలు | | | మొత్తం | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పాఠ్యాంశాలు | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య |
| 1. | పద్యం | $(2)^6$ | | | $(1)^6$ | $(1)^2$ | $(4)^1$ | | | | $(3)^6$ | $(1)^2$ | $(4)^1$ |
| 2. | గద్యం | | | | $(1)^6$ $(2)^5$ | $(1)^2$ | $(4)^1$ | | | | $(1)^6$ $(2)^5$ | $(1)^2$ | $(4)^1$ |
| 3. | భాషాంశాలు | | | | | | | | | $(20)^1$ | | | $(20)^1$ |
| 4. | ఉపవాచకం | | | | $(1)^5$ $(1)^6$ | $(1)^3$ | | | | | $(1)^5$ $(1)^6$ | $(1)^3$ | |
| | | 12 | | | 33 | 7 | 8 | | | 20 | 45 | 7 | 28 = 80 |

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నమూనా ప్రశ్నపత్రము

## కాంపోజిట్ కోర్సు - తెలుగు

సమయం : 3 గం॥ **Part A & B** మొత్తం మార్కులు : 80

***Instructions :***

1. Answer the questions under **Part A** on a separate answer book.
2. Write the answers to the questions under **Part B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part A.**

---

## Part A

I. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థాన్ని రాయండి. 1 × 6 = 6 గణనలు

1) శివరాజంతట మేల్మొసుంగుఁదెరలో - స్నిగ్ధాంబుద చ్ఛాయలో
నవసౌదామినిఁ బోలు నాయవన కాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱఁగఁ జూచి పల్కె - "వనితారత్నంబు లీ భవ్యహైం
దవ భూజంగమ పుణ్యదేవతలు; మాతా! తప్పుసైరింపుమీ!"

2) సిరిలేకైన విభూషితుండెయయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురు పాదానతి కేల నీగి చెవులందు న్విన్కి వక్త్రంబునన్
స్థిర సత్యోక్తి భుజంబుల న్విజయము న్జిత్తంబునస్సన్మనో
హర సౌజన్యము గల్గిన న్సురభిమల్లా! నీతి వాచస్పతీ!

II. ఈకింది పద్యాలలో ఒకదాన్ని పూరించి, భావాన్ని రాయండి. 1 × 6 = 6 గణనలు

3) అనయము దోషమే ............... అఖిలాండపతీ! శ్రియఃపతీ!

4) దెసలను కొమ్మలొయ్య నతిదీర్ఘములైన .................. సముత్సుకాకృతిన్

III. కింది <u>అపరిచిత పద్యాన్ని</u> చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. 1×4 = 4 గణనలు

5) ఆ.వె. కస్తూరి యట జూడ కాంతి నల్లగనుండు
పరిమళించు దాని పరిమళంబు
గురువులైన వారి గుణములీలాగురా
విశ్వదాభిరామ! వినురవేమ!

1) ఈ పద్యంలోని మకుటమేది?

2) 'గురువుల' స్వభావాన్ని దేనితో కవి పోల్చాడు?

3) 'కస్తూరి' ఎలా ఉంటుంది?

4) 'పరిమళించడం' అంటే మీకు ఏమి అర్థమైంది?

IV. కింది అపరిచిత గద్యాన్ని చదివి నాలుగు ప్రశ్నలను తయారుచేయండి. 1×4=4 గణనలు

6) భాషకి సమాజానికి అవినాభావ సంబంధం ఉంది. భావవ్యక్తీకరణ, భావప్రసారం అనే మార్గాల ద్వారా సమాజంలో వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని నిలుపుకొంటాడు. తరతరాలుగా సమాజంలోని అనేక దురాచారాలపై పోరాటం చేయడానికి ఉద్యమించడానికి భాషే ప్రధాన కేంద్రబిందువుగా నిలిచింది. వ్యక్తులలో కరుణ, స్నేహం, ప్రేమ, దానం వంటి మానవీయ విలువల్ని పెంపొందించడానికి భాషను తోడుగా తీసుకొని 'సాహిత్యం' రూపొందింది. మానసిక ఉల్లాసానికి తోడ్పడే సంగీతం - శిల్పం - చిత్రలేఖనం - నాట్యం - వంటి కళలను రక్షించుకోవడంలో భాషే అంతస్సూత్రంగా ఉందనుటలో ఎలాంటి సందేహం లేదు.

V. కింది సంఘటనలను పాఠం ఆధారంగా <u>వరుసక్రమంలో</u> రాయండి. 1 × 5 = 5 మార్కులు

7) 1) 'ఓ రాజా! నేనొక యజ్ఞాన్ని సంకల్పించాను. కానీ మారీచ, సుబాహులనే రాక్షసులు ఆ యజ్ఞానికి విఘ్నాలు కలిగిస్తున్నారు.'

2) 'అమ్మా నీవెవరు? ఓ వేళ సీతాదేవివే అయితే శుభమగుగాక'

3) 'అన్నా! ఈ పాదుకల మీదనే రాజ్యపాలనాభారాన్ని ఉంచుతాను'

4) 'అన్నా! ఈ కేయూరాలను కుండలాలను నేను గుర్తుపట్టలేను'

5) 'నేను చెప్పినట్లు చేయకుంటే నా చేతిలో నీకు చావు తప్పదు' అని రావణుడు హెచ్చరించాడు.

VI. <u>పద్యభాగంలోని</u> క్రింది వ్యాసరూప ప్రశ్నలలో ఒకదానికి సమాధానం రాయండి.

1 × 6 = 6 గణనలు

8) బసవేశ్వరుని పెండ్లి సందర్భంగా కవి పేర్కొన్న అలంకరణ రీతిని, ఆటపాటలను వర్ణించండి?

9) నగర జీవితంలోని సమస్యల గురించి కవి వర్ణించిన విధానాన్ని వర్ణించండి.

VII. గద్యభాగంలోని క్రింది వ్యాసరూప ప్రశ్నలలో ఒకదానికి సమాధానం రాయండి.

1 × 6 = 6 గణనలు

10) బూర్గులవారిలోని ఉపకారశీలత్వాన్ని తెలియజేసి, మీరేవిధమైన ప్రేరణ పొందారో వివరించండి.

11) చిత్రగ్రీవం చదువును గురించి మీ సొంతమాటల్లో రాయండి.

VIII. ఉపవాచకంలోని క్రింది వ్యాసరూప ప్రశ్నలలో ఒకదానికి సమాధానం రాయండి.

1 × 6 = 6 గణనలు

12) రామాయణ రచనకు ప్రభావితం చేసిన పరిస్థితుల్ని వివరించండి.

13) 'సుందరకాండ'లో హనుమంతుడు తన ప్రాణాలను వదలాలని ఎందుకు భావించాడు?

IX. క్రింది పద్య, గద్య, లఘు సమాధాన ప్రశ్నలు అన్నింటికి జవాబులు రాయండి.

2 × 2 = 4 గణనలు

14) 'తరిగొండ వెంగమాంబ'ను గురించి పరిచయం చేయండి.

15) 'పీఠిక' అనే ప్రక్రియను వివరించండి.

X. క్రింది ఉపవాచక లఘుసమాధాన ప్రశ్నకు జవాబు రాయండి. 1 × 3 = 3 మార్కులు

16) 'విభీషణుడు' పాత్ర స్వభావాన్ని మీ మాటల్లో తెలియజేయండి.

XI. క్రింది వాటిలో ఏవైనా రెండు సృజనాత్మక అంశాలకు సమాధానం రాయండి.

2 × 5 = 10 గణనలు

17) 'కాలుష్యంతో నిండిపోతున్న నేటి నగర వాతావరణం' గురించి సోదరికి లేఖ రాయండి.

18) 'చలనచిత్రాలు – సమాజంపై వాటి ప్రభావం' గురించి వ్యాసం రాయండి.

19) 'ఇల్లాలి చదువు – ఇంటికి వెలుగు' దీనిపై రాము – సోము మధ్య జరిగిన సంభాషణను ఊహిస్తూ 10 వాక్యాలలో రాయండి.

## ప్రశ్నపత్రం తయారీ సూచనలు

I. 'ప్రతిపదార్థము'నకు ఇచ్చే పద్యాలు చుక్క (★) పెట్టినవి మాత్రమే గ్రహించాలి.

II. 'పద్యపూరణ – భావలేఖనం'లకు చుక్క (★) పెట్టిన పద్యాలను గ్రహించాలి.

III. 'అపరిచిత పద్యం'నకు సరళమైన శతక పద్యాలను మాత్రమే ఇవ్వాలి. ఈ పద్యం కింది భాగంలో బహుళైచ్ఛిక ప్రశ్నలు / ప్రశ్నలు ఇచ్చి జవాబులు రాయమనుట చేయవచ్చు.

IV. 'అపరిచిత గద్యం' కింద ఇచ్చే ప్రశ్నల స్వరూపం ప్రశ్నలు ఇచ్చి జవాబులు రాయమనుట/ ప్రశ్నలు తయారుచేయమనుట / పట్టిక తయారీ వంటి రూపాలలో ఇవ్వవచ్చు.

V. సంఘటనలను వరుస క్రమంలో పేర్చి రాయమనడానికి ఇచ్చే సంఘటనలు రామాయణంలోని వివిధ కాండలనుండిగానీ, అవకాశాన్నిబట్టి ఒకటి, లేదా రెండు కాండలనుండిగానీ గ్రహించవచ్చు.

VI/VII. పద్య – గద్య భాగాలకు ఇచ్చే ప్రశ్నలు తెలుగు వాచకంలోని 'వ్యక్తీకరణ – సృజనాత్మకత' నుండి గ్రహిస్తూ, స్వీయ అభిప్రాయ అనుసరణంగా విద్యార్థి స్థాయిని దృష్టిలో ఉంచుకొని కూడా ఇవ్వవచ్చు.

VIII. 'ఉపవాచకం' ప్రశ్నలు పాఠ్యాంశం ఆధారంగా మాత్రమే ఉండాలి.

IX. పద్యభాగం – గద్యభాగం నుండి ఇచ్చే లఘు సమాధాన ప్రశ్నలు తప్పనిసరిగా కవి పరిచయం – రచయిత పరిచయం – ప్రక్రియా పరిచయం – పాఠ్యాంశ నేపథ్యంల ఆధారంగా మాత్రమే ఇవ్వాలి.

X. 'ఉపవాచకం' నుండి ఇచ్చే లఘుసమాధాన ప్రశ్న తప్పనిసరిగా పాత్ర స్వభావం/సన్నివేశాలను బట్టి గ్రహించుటలో ఒక అంశాన్ని ఇవ్వాలి.

XI. సృజనాత్మక అంశాల కింద లేఖ / వ్యాసం / సంభాషణ / కరపత్రం వంటి ప్రక్రియలలో వేటినైనా ఇవ్వవచ్చు.

## పదవ తరగతి ప్రథమ భాష కాంపోజిట్ ప్రశ్నపత్రము పార్ట్-బి 30 మార్కులు

ఈ కింది వాటికి తగిన సమాధానములను గుర్తించండి. 10 × 1 = 10 మార్కులు

1. బుధులతో కలసి ఉండటం వల్ల జ్ఞానం పెరుగుతుంది. గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి. ( )

   అ) పండితులు ఆ) జ్ఞానులు ఇ) పామరులు ఈ) విద్యావేత్తలు

2. సర్వభూతములందు స్నేహయుక్తుడు అనే వ్యుత్పత్త్యర్థాన్ని ఇచ్చే పదం ఏది? ( )

   అ) రవి ఆ) మిత్రుడు ఇ) నేస్తము ఈ) స్నేహితుడు

3. వెన్నెల అన్ని దెసలను వ్యాపించింది. గీత గీసిన పదమునకు వికృతి పదమును గుర్తించండి.

   అ) దిక్కు ఆ) దిస ఇ) దిశ ఈ) దివం ( )

4. వారు ఆ దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూశారు. గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.

   అ) కర్మధారయము ఆ) ద్వంద్వం ఇ) అవ్యయీభావం ఈ) బహువ్రీహి ( )

5. తెలుగు వాఙ్మయంలో పద్యానిదే అగ్రస్థానం. గీత గీసిన పదానికి సంధిని గుర్తించండి. ( )

   అ) శ్చుత్వ సంధి ఆ) గుణసంధి ఇ) విసర్గసంధి ఈ) అనునాసికసంధి

6. లేమా దనుజుల గెలువగ లేమా.... ఇందలి అలంకారాన్ని గుర్తించండి. ( )

   అ) యమకం ఆ) రూపకం ఇ) ఛేకానుప్రాసం ఈ) లాటానుప్రాసం

7. సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు కావు...... దీనికి వ్యతిరేకవాక్యం ఏది ( )

   అ) సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు

   ఆ) సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు అని మాత్రమే

   ఇ) సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు అవును.

   ఈ) సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు కదా

8. వర్షాలు కురిస్తే పంటలు పండుతాయి.... ఇది ఏరకమైన సంశ్లిష్ట వాక్యం ( )

   అ) చేదర్థక వాక్యం ఆ) అప్యర్థక వాక్యం ఇ) విధ్యర్థక వాక్యం ఈ) శత్రర్థకం

9. డా. రామకృష్ణారావుగారు ముట్టని, పెంపొందించని క్షేత్రం ఏది లేదు.... ఇది ఏ వాక్యం

   అ) సంశ్లిష్ట వాక్యం ఆ) సంయుక్తవాక్యం ఇ) సామాన్యవాక్యం ఈ) కర్తరివాక్యం ( )

10. మీరు బయటకు వెళ్లవచ్చు... ఇది ఏరకమైన సామాన్య వాక్యం ( )

అ) అనుమత్యర్థకం ఆ) సంభావనార్థకం ఇ) విధ్యర్థకం ఈ) ప్రశ్నార్థకం

11. ఈక్రింది వాక్యాలను చదివి పర్యాయపదాలు ఏవో గుర్తించి రాయండి. 1

భగీరథి నదీతీరంలో ఋషులు తపస్సు చేస్తున్నారు. ఈ నది పరమ పావనిగా జాహ్నవిగా పేరు గాంచింది.

జవాబు : ..........................................................

12. ఈ క్రింది వాక్యమునందలి గీతగీచిన పదం యొక్క నానార్థములను గ్రహించి రాయండి. 1

దేశభాషలందు తెలుగు <u>లెస్స</u> అని రాయలు <u>లెస్స</u>గా పలికెను.

జవాబు : ..........................................................

13. ఈక్రింది వాక్యాలలోని అలంకారాన్ని గుర్తించి అది ఆ అలంకారం ఎందుకు అవుతోందో వ్రాయండి. 2

మిమ్ము మాధవుడు రక్షించును గాక

జవాబు : ..........................................................

14. ఈక్రింది పద్యపాదానికి గణవిభజన చేసి అది ఏ పద్యపాదమో గుర్తించండి. 2

పొదలి యొండొండ దివియును భువియు దిశలు

జవాబు : ..........................................................

15. ఈక్రింది జాతీయాలను వివరించండి. 2

కాలక్షేపం : ..........................................................................

గుండెలు బరువెక్కడం : ...................................................................

16. ఈక్రింది పదాలను సందర్భాన్ననుసరించి ఎలా ఉపయోగించాలో గ్రహించి వాక్యప్రయోగం చేయండి. 2

ధర్మవిధి : ..........................................................................

అగ్రతాంబూలం : ..........................................................................

## పార్ట్-బి (కాంపోజిట్ కోర్స్) ప్రశ్నానురూప విశ్లేషణ

1 నుండి 10 ప్రశ్నలు బహుళైచ్ఛిక ప్రశ్నలుగా ఉండాలి.

**1వ ప్రశ్న :** ఇది అర్థానికి సంబంధించిన ప్రశ్న. గద్య లేదా పద్యభాగములోని ఒక అర్థమును వాక్యరూపంలో మాత్రమే అడగవలెను.

**2వ ప్రశ్న :** ఇది వ్యుత్పత్త్యర్థమునకు సంబంధించినది. పద్య లేదా గద్యభాగమునుండి గ్రహించ వచ్చును.

**3వ ప్రశ్న :** ఇది ప్రకృతి-వికృతులకు సంబంధించిన ప్రశ్న. ప్రకృతి ఇచ్చి వికృతి లేదా వికృతి ఇచ్చి ప్రకృతిని గుర్తించమని అడగాలి. తప్పనిసరిగా వాక్యరూపంలో ప్రశ్న ఉండాలి.

**4వ ప్రశ్న :** సమాసాన్ని గుర్తించమని అడగాలి. వాక్యరూపంలోనే ఉండాలి.

**5వ ప్రశ్న :** ఇది సంధికి సంబంధించినది. సంధిని గుర్తించమని వాక్యరూపంలో మాత్రమే అడగాలి.

**6వ ప్రశ్న :** ఇది అలంకారానికి సంబంధించినది. అలంకారాన్ని గుర్తించమని అడగాలి.

**7వ ప్రశ్న :** ఇది వ్యతిరేక వాక్యమునకు సంబంధించిన ప్రశ్న. వ్యతిరేక వాక్యాన్ని గుర్తించమని అడగాలి.

**8వ ప్రశ్న :** ఇది సంశ్లిష్ట వాక్యానికి సంబంధించిన ప్రశ్న. గుర్తించమని అడగాలి. (చేదర్థకం / అప్యర్థకం / క్త్వార్థం / శత్రర్థకం)

**9వ ప్రశ్న :** సంయుక్త వాక్యానికి సంబంధించిన ప్రశ్న.

**10వ ప్రశ్న :** సామాన్య వాక్యానికి సంబంధించిన ప్రశ్న. సామాన్య వాక్యాలలోని ఒకరకం (సామర్థ్యార్థక/ప్రశ్నార్థక/హేత్వర్థక/ఆనందార్థక/ప్రార్థనార్థక మొదలైనవి) ఇవి గుర్తించమని అడగాలి.

**11వ ప్రశ్న నుండి 16వ ప్రశ్నవరకు** రాయమని అడగాలి.

**11వ ప్రశ్న :** పర్యాయపదాలు వాక్యాలరూపంలో మాత్రమే ఇచ్చి గుర్తించి రాయమని అడగాలి. (పద్యం/గద్యభాగం)

**12వ ప్రశ్న :** నానార్థములు వాక్యాలరూపంలో మాత్రమే ఇచ్చి గుర్తించి రాయమని అడగాలి.

**13వ ప్రశ్న :** పద్యపాదంకాని/వాక్యం గాని ఇచ్చి అలంకారం గుర్తించి అది ఎందుకు ఆ అలంకారం అవుతుందో రాయమని అడగాలి.

**14వ ప్రశ్న :** ఇది ఛందస్సుకు సంబంధించిన ప్రశ్న. పద్యపాదం (తేటగీతి/ఆటవెలది/సీసం/కందం/వృత్తాలు) ఏదైనా ఒకటి ఇచ్చి గణవిభజన చేసి పద్యం గుర్తించమని అడగాలి.

**15వ ప్రశ్న :** రెండు జాతీయాలు ఇచ్చి రెంటిని వివరించమనాలి.

**16వ ప్రశ్న :** జాతీయాలు/పదబంధాలు/నుడికారాలు/ఏవైనా రెండు ఇచ్చి వాక్యప్రయోగం చేయమని అడగాలి.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్ష - మాదిరి ప్రశ్నపత్రము - తెలుగు

## పేపర్-I - పార్ట్-A & B

**సమయం : $2\frac{1}{2}$ గం॥** **మొత్తం మార్కులు : 50**

***Instructions :***

1. Answer the questions under **Part A** on a separate answer book.
2. Write the answers to the questions under **Part B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part A.**

---

## పార్ట్-A

**I. అవగాహన** 15మా.

అ) ఈ క్రింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి. 1 × 5 = 5మా.

1) అనుచున్ జేవురుమీఱు కనుఁగవతో నాస్పందదోష్ఠంబుతో
ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోన్సలే
శునిఁ జూడన్ బుయిలోడెఁ గొల్వు, శివుడీసున్ గుత్తుకన్ మ్రింగి, బో
రన నవ్వారల బంధ మూడ్చి గొనితేరన్ బంచె సోన్‌దేవునిన్

2) బీదలకన్న వస్త్రములు పేర్మినొసంగుము తుచ్ఛసౌఖ్యసం
పాదనకై యబద్ధముల బల్కకు, వాదములాడబోకు, మ
ర్యాదనతిక్రమింపకు, పరస్పరమైత్రి మెలంగు, మిట్టివౌ
వేదములంచెరుంగుము, వివేకధనంబిదినమ్ము చిత్తమా!

ఆ) ఈక్రింది వానిలో ఒక పద్యాన్ని పూరించి, భావం రాయండి. 1 × 5 = 5మా.

3) సురుచిరతారకా ...........................................
...............................................................
...............................................................
...................................... పశ్చిమదిక్తటంబునన్.

4) ఆకంఠంబుగ నిష్ట ........................................
...............................................................
...............................................................
...................................... ప్రక్రముల్ తాపసుల్!

ఇ) ఈ క్రింది పరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 × 1 = 5మా.

5) రాత్రి ఏడుగంటల ప్రాంతంలో గంట కొడతారు. గంట శబ్ధం చెవిన పడడంతో పిల్లలందరు బిలబిలా వచ్చి గుమిగూడతారు. ఒక్కొక్కడి చేతిలో ఓ కంచం, మంచినీళ్ళకు లోటా ఉంటాయి. అందరు అక్కడ చేరేసరికి ఆయన ఉయ్యాలపీట మీద నుండి లేచి నిలబడతారు. అప్పుడు పిల్లలందరు వరుసగా నిలబడతారు. అందరు కలిసి గొంతెత్తి పాడుతూ ముందుకు కదులుతారు. ఒక్కొక్కరు ముందుకు సాగుతుంటె ఓ చోట కంచంలో అన్నం వేస్తారు. మరోచోట పులుసు పోస్తారు. ఇంకొకచోట మజ్జిగ అన్నం వడ్డిస్తారు. చెవులకింపుగా పాడుకుంటూ ఆ పిల్లలందరు అన్నం వడ్డించుకొనే దృశ్యం కనులపండువుగా ఉంటుంది.

ప్రశ్నలు :

1. ఈ గద్యంలోని ఏదైనా ఒక సంధిపదాన్ని గుర్తించి రాయండి?
2. ఈ గద్యంలోని ఒక సమాసపదాన్ని గుర్తించి రాయండి?
3. 'కనుల పండుగ' ఏ సందర్భంలో ఉపయోగిస్తారు?
4. గంట శబ్దం ఎవరు విన్నారు?
5. ఈ గద్యంలో నీవు ఏమి గ్రహించావు?

**II. స్వీయరచన** 20మా.

అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో జవాబులు రాయండి. 4 × 2 = 8మా.

1. 'విద్వాన్ విశ్వం' కవి గురించి రాయండి?
2. 'పీఠిక' ప్రక్రియను గురించి వివరించండి?
3. "శివాజీ ఆదర్శం" లోని గొప్పతనాన్ని సొంతమాటల్లో రాయండి?
4. మానవులను పావురాలకు మిత్రులూ, సహచరులని రచయిత ఎందుకు అన్నాడు?

ఆ) ఈ క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానం రాయండి. 2 × 6 = 12మా.

1. వెన్నెల్లో మీ అనుభూతిని తెల్పండి?

(లేదా)

"మాణిక్యవీణ" సారాంశమును మీ సొంతమాటల్లో రాయండి?

2. పల్లెజీవన విధానాన్ని పట్నంతో పోలుస్తూ సమాధానం రాయండి?

(లేదా)

బూర్గుల వ్యక్తిత్వంలోని మహోన్నత లక్షణాలను గురించి సొంతమాటల్లో రాయండి?

## పేపర్-I - పార్ట్-B

15 మార్కులు

**III. భాషాంశాలు** 20మా.

అ) కింది వాటికి సరియైన జవాబులు గుర్తించండి. 10 × 1 = 10మా.

1. బుధులతో కలిసి ఉండడం వల్ల జ్ఞానం పెరుగుతుంది. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించండి.) ( )
   అ) పండితుడు ఆ) పామరుడు
   ఇ) సోమరివాడు ఈ) తెలివిలేనివాడు

2. అదృష్టము వలన సంపద కలుగును (గీత గీసిన పదాలకు నానార్థ పదాన్ని గుర్తించండి.) ( )
   అ) భాగం ఆ) భాగ్యం
   ఇ) భావం ఈ) బలం

3. అంధకారము అనెడి అజ్ఞానమును తొలగించువాడు (వ్యుత్పత్త్యర్థమునకు తగిన పదం గుర్తించండి) ( )
   అ) గురువు ఆ) శిష్యుడు
   ఇ) ఉత్తముడు ఈ) ప్రథముడు

4. షష్ఠీతత్పురుష సమాసానికి ఉదాహరణ ( )
   అ) జటావల్లి ఆ) హితబుద్ధి
   ఇ) శివపూజ ఈ) సత్యం

5. రామేశ్వర పదాన్ని విడదీయండి. ( )
   అ) రాయి+ఈశ్వర ఆ) రా+ఈశ్వర
   ఇ) రామ+ఈశ్వర ఈ) రామ+మేశ్వర

6. "కొండంత" పదం ఏసంధి? ( )
   అ) ఉకారసంధి ఆ) ఇకారసంధి
   ఇ) గుణసంధి ఈ) అకారసంధి

7. "సిరి" పదానికి ప్రకృతిపదం గుర్తించుము. ( )
   అ) శ్రీ ఆ) స్త్రీ ఇ) సీ ఈ) షీ

8. దివ్యమైన అంబరం సమాసపదం గుర్తించుము. ( )

అ) దివ్యఅంబరం ఆ) దివ్యంబరం

ఇ) దివ్యాంబరం ఈ) దివ్యలంబరం

9. 'మిమ్ము మాధవుడు రక్షించుగాక!' ఈ వాక్యంలో ఏ అలంకారం ఉంది ( )

అ) శ్లేష ఆ) ఉపమ

ఇ) ఉత్ప్రేక్ష ఈ) అర్థాంతరన్యాసం

10. మ, స, జ, స, త, త, గ గణాలు ఏ పద్యపాదం లోనివి? ( )

అ) ఉత్పలమాల ఆ) చంపకమాల ఇ) మత్తేభం ఈ) శార్దూలం

11. భాగీరథీ నదీ తీరంలో ఋషులు తపస్సు చేస్తున్నారు. పరమపావనిగా జాహ్నవిగా పేరు గాంచింది గంగానది. ఈ వాక్యాలలోని – పర్యాయపదాలను గీతగీసి గుర్తించండి. 1మా.

12. "సురుచిరతారకం కుసుమశోభినభోంగణభూమిగాలమ" – పాదానికి గురు, లఘువులు గుర్తించి, ఏపద్యపాదమో పేర్కొనుము. 2మా.

13. కుముదినీరాగ రసబద్ధ గుళికయనగఁ
జంద్రుఁడుదయించె గాంతి నిస్తంద్రుఁడగుచు – ఈ పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించి, సమన్వయం చేయండి. 2మా.

**SET-II**

# పదవ తరగతి పబ్లిక్ పరీక్ష - మాదిరి ప్రశ్నాపత్రము - తెలుగు

## పేపర్-II - పార్ట్- A & B

**సమయం : $2^1/_2$ గం॥** **మొత్తం మార్కులు : 50**

***Instructions :***

1. Answer the questions under **Part A** on a separate answer book.
2. Write the answers to the questions under **Part B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part A.**

---

## పార్ట్ - A **15మా.**

**I. అవగాహన - ప్రతిస్పందన**

1) కింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి. 5 × 1 = 5మా.

అ) దశరథుని వలన వరాలు పొందడానికి కోపగృహంలోకి ప్రవేశించింది కైకేయి.

ఆ) రామలక్ష్మణులను ప్రశాంతమైన మనస్సుతో విశ్వామిత్రుడికి అప్పగించాడు దశరథుడు.

ఇ) దశరథుని అభ్యర్థనను మన్నించిన ఋష్యశృంగుడు 'పుత్రకామేష్ఠి' యాగాన్ని ఆరంభించాడు.

ఈ) నేరేడు కర్రలతో కుటీరాన్ని నిర్మించాడు లక్ష్మణుడు.

ఉ) సభలోని వారంతా శ్రీరామ పట్టాభిషేకాన్ని సమర్థిస్తూ హర్షధ్వానాలు చేసారు.

2. కింది పద్యం చదివి ఖాళీలను పూరించండి. 5 × 1 = 5మా.

కుక్క గోవు కాదు; కుందేలు పులి గాదు
దోమ గజము కాదు దొడ్డదైన;
లోభి దాతగాదు లోకంబు లోపల
విశ్వదాభిరామ వినురవేమ!

ఎ) ఎంత పెద్దగా ఉన్నప్పటికీ దోమ ......................... మాత్రం కాదు.

బి) ......................... ఎంత సాధులక్షణాలున్నా ఆవు కాజాలదు.

సి) 'విశ్వదాభిరామ' ఈ పదంలోని రెండు పదాలు 1. .................. 2. ...................

డి) కుందేలు ఎన్నటికీ ................................ కాలేదు.

ఇ) ఎంత ధనవంతుడైనా ........................... దాత కాదు.

3. కింది పేరా చదివి ఐదు ప్రశ్నలను తయారుచేయండి. 5 × 1 = 5మా.

ఆరుగాలం శ్రమించి పండించిన ఫలసాయం వర్షానికి తడిసిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. వరికోతలు ప్రారంభమైన వెంటనే వ్యాపారస్తులు, ప్రభుత్వం కొనుగోళ్ళు ప్రారంభిస్తే ఇంత నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు. కొనుగోలు ఏర్పాటుచేసిన ప్రదేశాలు కూడా పల్లపు ప్రాంతాల్లో ఉండటం వల్ల వర్షపునీరు ఆ ప్రదేశాల్లో చేరి చెఱువులను తలపిస్తుంది. 'దేశానికి వెన్నెముక రైతన్న' అని గొంతెత్తి పాడుతూనే – రైతుల సమస్యలను చిత్తశుద్ధితో పరిశీలించి వాటి పరిష్కారానికి శ్రద్ధ చూపకపోవడం క్షమార్హం కాదు.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత 20మా.

1) కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 2 × 2 = 4మా.

అ) సుగ్రీవుని పాత్ర స్వభావాన్ని వివరించండి.

ఆ) 'అమ్మా నువ్వు చెప్పినట్లే చేస్తా' అని కైకేయితో రాముడు పలికిన సన్నివేశాన్నిబట్టి మీరేం గ్రహించారు?

2) కింది ప్రశ్నకు పది పన్నెండు వాక్యాలలో సమాధానాలు రాయండి. 1 × 6 = 6మా.

అ) రామాయణంలోని రామలక్ష్మణుల ఆధారంగా సోదరప్రేమలో నువ్వు గ్రహించిన విషయాలేవి?

(లేదా)

భారతీయ జీవన విధానానికి రామాయణం మార్గదర్శకమని నీవెలా చెప్పగలవు?

3) కింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2 × 5 = 10మా.

అ) మీ పాఠశాలలో 'గ్రంథాలయ వసతి' కల్పించమని కోరుతూ సంబంధిత అధికారికి లేఖ రాయండి.

ఆ) ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా మానవాళి నీటిని ఎంతో జాగ్రత్తగా వాడుకోవలసిన అవసరం ఉంది. నీటిని దుర్వినియోగం చేయకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆవశ్యకతను తెలియజేస్తూ ఒక కరపత్రాన్ని తయారుచేయండి.

ఇ) మీ పాఠశాల వార్షికోత్సవానికి ప్రముఖులు వస్తున్నారు. వారిని ఇంటర్వ్యూ చేయడానికి ప్రశ్నావళిని తయారుచేయండి.

# పేపర్-II - పార్ట్-B

**III. భాషాంశాలు** **20మా.**

అ) ఈ క్రింది వాక్యాలకు ఆధునిక భాషా పరివర్తనం చేయండి. 2మా.

1. ఇఁక నా కిక్కడ వసింపఁ దగదు.

2. గుణమింత కుదురక గుళ్ళు తిరుగుట యేల?

ఆ) ఈ క్రింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చండి. 1మా.

3. రేఖామాత్రంగా నా భావాలు ఇక్కడ పొందుపరచబడ్డాయి.

ఇ) ఈ క్రింది పరోక్ష కథనాన్ని ప్రత్యక్ష కథనంగా మార్చి వ్రాయండి. 2మా.

4. తాను కూడా ఆలోచనలో పడ్డానని, నిజమేకదాని రచయిత అనుకున్నాడు.

ఈ) ఈ క్రింది జాతీయాలను వివరించండి. 2మా.

5. చిందులు వేయడం 6. దిక్కులు పిక్కటిల్లటం

ఉ) ఈ క్రింది పదాలను సందర్భాన్నుసరించి ఎలా ఉపయోగించాలో గ్రహించి వాక్యప్రయోగం చేయండి.

7. డబ్బుగుంజడం 8. గజ్జెకట్టడం

9. తునాతునకలు

ఊ) ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములను గుర్తించుము. 5మా.

10. సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు కావు... దీనికి వ్యతిరేక వాక్యం ఏది? ( )

అ) సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు.

ఆ) సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు అని మాత్రమే.

ఇ) సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు అవును.

ఈ) సిటీ అంటే అన్నీ బ్యూటీ బిల్డింగ్‌లు కదా

11. బాగా ఆడినా గెలవలేదు.... ఇది ఏరకమైన సంశ్లిష్ట వాక్యం ( )

అ) చేదర్థక వాక్యం ఆ) అప్యర్థక వాక్యం

ఇ) ఆనంతార్యర్థకం ఈ) శత్రర్థకం

12. పంటను ఎలుకలు, చీమలు తినకుండా జాగ్రత్త చేసుకోవాలి....... ( )

అ) సంశ్లిష్టవాక్యం ఆ) సామాన్యవాక్యం

ఇ) సంయుక్తవాక్యం ఈ) కర్తరివాక్యం

13. బయటకు వెళ్లరాదు............ ఇది ఏరకమైన సామాన్య వాక్యం ( )

అ) అనుమత్యర్థకం ఆ) సంభావనార్థకం

ఇ) విధ్యర్థకం ఈ) నిషేదార్థకం

14. వాడు రేపు ఉదయం గుంటూరు వెళ్లవచ్చు..................... ఇది ఏరకమైన సామాన్య వాక్యం ( )

అ) సందేహార్థకం ఆ) ఆత్మార్థకం

ఇ) సంభావనార్థకం ఈ) విధ్యర్థకం